ఇరుగుపొరుగు
ఇల్లాళ్లందరికీ
కనువిందుచేసే
ఆతిథ్యమిచ్చి
ఆమెకోల్పోయిందేమిటి?

# పాపం కోమలి

సిహెచ్. కామేశ్వరి
కథ

శారద హడావిడిగా పనులన్నీ చక్కబెట్టేస్తోంది. తాము చేయబోయే పని గుర్తొచ్చినప్పుడల్లా ఉద్వేగంతో ఉవ్విళ్లూరుతోంది. "ఈ విషయం మగవారెవరికీ తెలియకూడదు. తెలిస్తే యింకేమీ లేదు అని గట్టిగా హెచ్చరించిన కోమలి మాటలు గుర్తుకు వచ్చి భర్తతో "ఆ" విషయం చెప్పాలని ఎంతగానో అన్పించినా అతికష్టంమీద మనసులోనే దాచుకొంది ఈ విషయాన్ని.

అసలు భర్తకీ తనకీ మధ్య ఏ రహస్యాలు లేవు. ఎప్పుడూ ఏ విషయాలు దాచలేదు కాని, యిప్పుడు ఈ విషయం దాచాలంటే ఏమిటోగా ఉంది. పోనీ... చెప్పేస్తేనో... అనిపించినా.. ఛ..ఛ.. వద్దులే.. మీ ఆడాళ్లందరూ యింతేనా.. అన్నట్లుగా కాని, యిలాంటి చీప్‌టేస్టులా.. అన్నట్లు వెటకారంగా అన్నా, చూపినా తను భరించలేదు.

ఇక్కడ తన పరిస్థితి యిలా ఉంది మరి శకుంతల, రోజా, కోమలి, మాలతి ఏం చేస్తున్నారో...

కొంపదీసి వారెవరయినా మొగుళ్లతో చెప్పేస్తే యింకేమయినా ఉందా? తామంటే గౌరవం పోతుంది. యిలా పదేపదే తర్కించుకొంటూ పనులన్నీ తెముల్చుకొని యిల్లు తాళం పెట్టి కోమలి యింటికి బయల్దేరింది శారద.

* * *

అప్పటికే మాలతి, శకుంతుల, రోజా, కోమలి యింటికి వచ్చేసారు. ఒకరిని చూస్తే మరొకరికి నవ్వులు వచ్చేస్తున్నాయి. అందరూ ఏమీ ఎరుగని నంగనాచుల్లా




మనసులోనే నవ్వుకొంటూ పైకి అతి మామూలుగా ఉన్నారు.

కోమలి యింక స్టార్ట్ చేద్దామా? అని అంది.

ఆ మాట కోసమే చూస్తున్నట్లుగా శారద "అవును మళ్లీ పిల్లలు వచ్చేయకుండా అయిపోవాలి కదా! మొదలు పెడితేనేమంచి ది" అంది. శారద మాటలకి మిగతావారు

అవునన్నట్లు తలలు ఆడించారు.

కోమలి "సరే నేను కేసెట్ ఫిక్స్ చేస్తాను" శకుంతలా.. నీవు బయట నుండి తాళం వేసి పెరటి వైపు నుండి రా" అని అంటూ తాళం కప్పతాళం చెవులు యిచ్చింది.

ఆ తరువాత రోజా మువ్వు కిటికీలు అన్నీ వేసేసి కర్టెన్స్ పూర్తిగా వేసెయ్యి అని పురమాయించి బెడ్‌రూమ్‌లోకి వెళ్లింది.

బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువా తెరచి పట్టుచీరల నడుమ దాచిన వీడియో కేసెట్‌ని తీసి బీరువా మూసి హాలులోకి వచ్చింది. ఈలోగా కోమలి చెప్పినట్లుగా తలుపులు కిటికీలు అన్నీ మూసారు. ఒక పదినిమిషాలు విసిపితో కుస్తీ పట్టి కేసెట్ యిన్సర్ట్ చేసి శకుంతల పక్కన కూర్చుంది హాలులో ట్యూబ్‌లైట్ వేసి. అందరికళ్లు టీవీ స్క్రీన్ పైకి ఉత్సుకతగా చూస్తున్నాయి. ఏవో రెండు మూడు కండోమ్స్ ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ మరికొన్ని నాప్‌కిన్ ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ అయ్యాక అసలయిన సినిమా, ముద్దులు కౌగిలింతలతో మొదలయ్యింది టీవీలో కన్పిస్తున్న సినిమా పూర్తిగా పెద్దలకు మాత్రమే! అని తెల్సినా ఎప్పుడూ చూడని మిగతా వారికేమో ఉత్సాహం అంతకు ముందు మొగుడితో చూసిన కోమలికి మాత్రం నవ్వు వస్తోంది.

చీరకట్టుకున్నప్పుడు గదిలో ఎవర్నీ ఉండనివ్వనంత సిగ్గు పడే శకుంతల, సెక్సు కబుర్లంటేనే చెవులు మూసుకొనే రోజా, క్రొత్తగా పెళ్లయిన మాలతి వీరంతా ఈ ఎన్.వి. కేసెట్ చూసి ఏమంటారో.. ఏమవుతారో.. అన్పించి నవ్వుకొంటుండగా అది చూసిన మాలతి 'ఏమిటబ్బా నవ్వుతావు! మువ్వేగా మాకు ఈ కేసెట్ చూపిస్తున్నది' అని అంది తను కూడా నవ్వుతూ. కోమలి ఏదో అనబోయేలోగా 'తనకేం నవ్వుతుంది వాళ్లాయనతో చూసిన అనుభవాలు గుర్తొచ్చాయేమో! మొత్తానికి మా అందరికీ మొదటిసారి బ్లూ ఫిల్మ్ చూపిస్తున్నందుకు థాంక్స్ కోమలీ" అంది శకుంతల.

కోమలి గట్టిగా నవ్వేస్తూ "థాంక్స్ మాటెలా ఉన్నా యిది చూసి వేడెక్కిపోయి మీ మొగుళ్లు కావాలంటే మాత్రం కష్టం తల్లులారా! మీ ప్రోగ్రామ్స్ అన్నీ రాత్రికే వాయిదా వేసుకోండి" అంది.

ఆ మాటకి అందరూ గట్టిగా నవ్వేసారు. వెంటనే బయట తాళం వేసి తాము లోపల కూర్చున్నామన్న విషయం స్ఫురణకి రాగానే అందరూ ఒకరి నొకరు హెచ్చరించుకొని సైలెంట్ అయిపోయి టీవీ వైపు తలతిప్పి చూసి వెంటనే షాక్ తిన్నారు.

మాలతి రోజా అయితే యించుమించు కెవ్వున కేకేసినంత పనిచేసారు. టీవీలో వచ్చే శృంగార సన్నివేశం పరమవిశృంఖలంగా ఉంది. అందరూ దాంపత్య జీవితం అనుభవించినవారయినా అక్కడున్న వారందరికీ ఆ దృశ్యం పరమఛండాలంగా అన్పించింది. కోమలికైతే వాళ్ల మొహాలు చూసి నవ్వు తన్నుకొస్తోంది. ఎలాగో అతికష్టం మీద ఆపుకొంది.

తెరమీద సీన్లు మారడానికి సెన్సారు బోర్డు కత్తిరించిన తెలుగు సినిమా

కాదుకదా (ఆడ శరీరాన్ని మగవాళ్లు మగ శరీరాన్ని ఆడవాళ్లు యధేచ్ఛగా కొరుక్కోవ డం... లాంటివి చూసి నవ్వుకొంటూ కొంతసేపు గడిపాక తెరపై మరింత ముదిరి పోయిన వికృత చర్యలని చూస్తున్న రోజాకి కడుపులో త్రిప్పి వామిటింగ్ సెన్సేషన్ వచ్చింది.

ఎలాగో కంట్రోలు చేసుకొని "కోమలీ. .. నాకు వాంతొస్తోంది. ఎలాగ అంటూనే భళ్లుమని వాంతి చేసుకొంది. అది చూసిన శారద అంతకంటే పెద్దగా ఖళ్ మని దగ్గు తూ వాంతి చేసుకొంది.

కోమలి భయపడిపోయి "కేట్టేస్తాన్రా' అని టీవీ ఆఫ్ చేయబోయింది. శకుంతల, మాలతి కోమలిని వారిస్తూ "ఉండనిద్దూ కాసేపు, మళ్లీ ఎప్పుడు చూస్తామో! అసలు చివరిదాకా యింకేం చూపిస్తాడో.. అని కుతూహలంల కన్నరిచారు. కోమలి "సరే మీరు చూడండి రోజా, శారదా మీరు పెరటిలోనుండి బాత్‌రూమ్‌లోకి వెళ్లండి. తలుపు తీసేటప్పుడు బయటికి చూడండి. ఎవరూ లేకపోతేనే తలుపు తీయండి. అని హెచ్చరించి వంటింటిలో నుండి కొంచెం మంచినీళ్లు తెచ్చి యిద్దరికీ యిచ్చింది. గోనె పట్టా తీసుకువచ్చి వారు వాంతి చేసుకొన్న ప్రదేశంలో పడేసింది.

శారద, రోజా పెరటి తలుపు తీద్దామని వెడుతూ కిటికీ ప్రక్క నుండి జాగ్రత్తగా చూసారు. పెరటిలో ఎవరో మనుష్యులు కన్పించేసరికి గుండె గుభేలుమని పోయింది. వెంటనే వెనక్కి వచ్చారు. చేసేది లేక మళ్లీ హాలులోకి వచ్చారు. కొంచెం భయంగానే టీవీ తెరమీదకి తెరమీదకి చూసారు.

అప్పుడే కాస్తకాస్త తగ్గిన వికారం మళ్లీ చెలరేగి వాంతులు అయిన ఆ యిద్దరినీ చూసిన కోమలికి మతిపోయింది 'ఎందుకు పెట్టానురా బాబూ ఈ ప్రోగ్రామ్' అన్పించేసింది.

చేసేది లేక వారిద్దరికీ కొంచెం మంచినీ ళ్లిచ్చి కిచెన్ సింక్‌లో మొహాలు కడిగించి

## గాడిద



రాధా, మాధవ్ ఇద్దరు పార్కులో కూర్చున్నారు. ఇంతలో రెండు గాడిదలు కనిపించాయి వారికి. ఆడ గాడిద చెవిని మగ గాడిద నాకుతోంది.

"చూశావా రాధ అది ఎంత ప్రేమగా నాకుతుందో నాకు అలాగ చెయ్యాలనుంది" అన్నాడు మాధవ్

"వద్దు మాధవ్ ఒకవేళ అది తంతే" అంది రాధ భయంగా.

- ఎన్.అప్పలరాజు (నెల్లిమర్ల)

బెడ్‌రూమ్‌లో పడుకోబెట్టింది కోమలి.

పెరటితలుపు తీద్దామంటే అక్కడవరో తచ్చాడుతున్నారు బయట తాళంవేసి యింట్లో ఉండి వీరంతా ఏం చేస్తున్నారోనన్న అనుమానం పక్కవాళ్లకి వస్తుందేమోనన్న భయంతో అలాగేకాసేపు గడిపింది.

మరి కాసేపటికి మాలతికి, శకుంతలకి కూడా విరాకొచ్చి టీవీ ఆఫ్ చేసారు. కాసెట్ తీసి యధాస్థానంలో దాచేసింది కోమలి. పిల్లలు వచ్చే వేళయింది అని కంగారుపడి అందరూ యిళ్లకి వెళ్లిపోతామంటుంటే ఎలాగో గుండె చిక్కబెట్టుకొని పెరటి తలుపులు తీసిన కోమలి తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది. అందర్నీ పంపేసి కోమలి పక్క యింటికి తాళంవేసి ఉండటంతో ఆశ్చర్యపోయి ఏదో అనుమానంగా పెరటిలో ఉన్న తమ బాత్‌రూమ్‌లోకి చూసింది.

అక్కడ ఉండాల్సిన బకెట్లు బాయిలర్ లాంటి వస్తువులు లేవు. పెరట్లో ఆరేసిన బట్టలు లేవు. అది చూసిన కోమలి తల పట్టుకొని కూలబడిపోయింది.

ఈ బ్లూ ఫిల్మ్ కాసెట్ మండ!దీనిమూలంగా యిల్లంతా వాంతులతో కంపు కొట్టడమే కాక బట్టలువస్తువులు అన్నీ పోయాయి. ఖర్మఖర్మ అని తలబాదుకొంది కోమలి.

అప్పుడే వచ్చిన పక్కింటి మామ్మగారు "ఏమిటమ్మా నెత్తి కొట్టుకుంటున్నావు" అనే సరికి తేలుకుట్టిన దొంగలా కంగారుపడి ఏం చెప్పాలోతెలీక 'అబ్బే ఏవో తిన్నాను అరగలేదు' అంది ఏడుపుమొహంతో పాపం కోమలి.

రాత్రి భోజనం చేసి పడుకొన్న భర్తకు బాత్‌రూమ్‌లోని బాయిలర్ బకెట్లు దొడ్లో ఆరేసిన బట్టలు అన్నీ ఎవరో ఎత్తుకుపోయారు అని చెప్పిన కోమలి నిర్లక్ష్యానికి మొహం వాచేలా చివాట్లు పెట్టాడు కోమలి భర్త శరత్. అవి వినివిని విసుగెత్తింది కోమలికి. భర్త మాటలకి ఉక్రోషం ఎగతన్ని అసలు విషయం చెప్పేసింది కోమలి "యింట్లో ఉన్నాను కాబట్టి అవన్నీ అక్కడే వుండిపోయాయి. నిజంగా బయటకి వెళ్లేటప్పుడు ఎప్పుడూ అన్నీ యింట్లో పెట్టే వెడతాను" అని చెప్తున్న కోమలి మాటలకి నవ్వాగలేదు శరత్‌కి. నవ్వు కంట్రోలు అయ్యాక మొత్తానికి చూసిన వాళ్లందరూ బాగున్నారు. చూపించిన నీకు మాత్రం యిల్లు కడుక్కోవటంతోపాటు శ్రీమద్రామయణ గోవిందో హరి"! అని అంటున్న తన మాటలకి ఉడుక్కుంటున్న కోమలిని దగ్గరకు లాక్కున్నాడు శరత్ ప్రేమగా.

* * *

ఎప్పటికన్నా హుషారుగా తమకి సహకరించుతున్న భార్యలని చూసి ఆశ్చర్యానందాలతో తలమునకలయిపోయారు మిగతావారి భర్తలు. అది ఎవ్వీ మహత్యమని వారికి తెలిస్తే కదా! అనుకుంటున్న శకుంతల, రోజా, శారద, మాలతిలకి కోమలి మాత్రం గుర్తు రాలేదు. కొత్తగా చూసి నేర్చుకొన్న శృంగార పాఠాలు భర్తల దగ్గర వల్లెవేయటం మొదలుపెట్టిన ఆ యువ జంటలు తలమునకలయిపోయారు.

★